ఆ చెక్కు చేతికి రావటానికి రంగారావుచేసిన కష్టక్రమం ఏమిటేం అనుకునా అతనికి ఒక రోజుల్లా బస్తాలు మోసినంత క్రమం అయిందనిపించింది.

తనను కోరి తెచ్చుకున్న ప్రొడ్యూసర్...తనంతట తానే రెండువేలిస్తానని, ఇంతకంటే ఇచ్చేదాకాదు తనకు లేదనీ అన్నాడు...రంగారావు బేరమాడలేదు... మొదట చేతిలో పెట్టిన ఆయనే తరువాత దమ్మిడీ ఇవ్వలేదు. కాఫీలూ, సిగరెటూ, కార్లలో తిప్పటమూ, ఎప్పుడన్నా సినిమాలకు తీసుకుపోవటమూ, టిఫినులూ, రెండు మూడుసార్లు బీరూ, బ్రాందీ, కోడి మాంసంతో భోజనమూ—ఇంతే...

రాస్తున్నంతకాలమూ రాతి అయిపోగానే యిస్తారని ఓప్పుకున్నాడు రంగారావు. అదే కష్టమయింది. ఆ నూరు రూపాయలు ఏనాడో అయిపోయాయి. ఆ తరవాత, పాపం! చిన్నచిన్న వేషాలు వేసుకునే హనుమంతరావుతనే అతనికి తన రెండు నవలలూ అంటే ఎంతో అభిమానం. ఆ హనుమంతరావు రెండూ, మూడూ చేబదుళ్లిస్తూ వచ్చాడు.

రాయటం పూర్తి అయి మూడు నెలలయింది. ఈ మూడు నెలలూ డబ్బు అడగకుండా నిగ్రహించుకోవటం రంగారావుకు శ్రమఅయింది. నెల వారపత్రికవాళ్లు తన సీరియల్ పూర్తి అయినా పది రోజులకు డబ్బు పంపితే "ఇవ్వవలసినడబ్బు పది రోజులు తొక్కిపెడితే వీళ్ళకేంతృప్తో! ఈ నవలలు రాసేవాళ్ళందరూ లక్షాధికార్లనుకొంటారు గామాలు" అని చిరాకుపడ్డాడు. కాని మూడు నెల్లతో బోలిస్తే ఆ పదిరోజులెంత!

రంగారావు డబ్బుకోసం బాధపడటంతోబాటు ఇంకా అనేక విషయాలకు బాధపడ్డాడు.

తనను రాఘవయ్యగారు పిలిపించి స్క్రిప్టుకు రాయాలన్నప్పుడు కథ కూడా తనచేతనే రాయించుకొంటారన్నిరంగారావు అనుకున్నాడు. కాని కథ ఆయనవరకే అనుకున్నాయి. ("నీకన్న తెలివైనదాయేంటి! సినిమా కథలు రాయటానికి సీబోటోళ్ళుపనికిరారు. దానికి కావు డైరెక్టరూ, డెప్టిస్టులూ, మేకప్పు మాన్లూ ఆళ్ళే ఉంటారు, అన్నాడు హనుమంతరావు నవ్వులకు.)

నిజానికి కథ ఎవరయినా రంగారావుకు ఒకటే—కథకు తలా తోకా ఉంటే అదేలోపించింది. అనుమానిస్తూ, అనుమానిస్తూ రంగారావు ఆమాటే అంటే రాఘవయ్యగారు, "లోపాలుంటే మనం సరిచేసుకోవాలి. మిమ్మల్ని పెట్టింది అందుకేగా!" అన్నాడు.

"ఇప్పటి కథలు రిపేరు చేయబడును!" అన్న పైబోర్డు రంగారావు తలలో మెదిలింది.

రాఘవయ్యగారు రంగారావు రాసిన పది, పన్నెండు కథానికలు గాని, ఆ రెండు నవలల్లో ఏ ఒకటి గాని చదవలేదట! తనను ఆయన ఎందుకు పెట్టుకున్నాడో రంగారావుకు అర్థం కాలేదు.

ఒకరోజు ఒక పేరు మోసిన సినిమా రచయిత ఆఫీసుకు వచ్చాడు. సినిమా స్క్రిప్టులకు సాహిత్యగౌరవం అన్న విషయాన్ని తానే తెచ్చాడు. తెచ్చి "ఈ కాలంలో ప్రతికుమ్మరీ, దొమ్మరీ సాహిత్యం రాస్తుంటే ఇంకా సాహిత్యగౌరవమేమిటి, నా మొహం!" అన్నాడు.

రంగారావు కాదూటు గుండెల్లో తగిలింది.

"పురు తను పండితుడు కాడు—పన్నెండోఏట ప్రెస్ వర్కర్ గా జీవితం ప్రారంభించినవాడు. కంపోజిటరుగా ఉంటూ ఒక చిన్న పత్రిక ద్వారా సాహిత్యాభిలాష అలవరచుకున్నాడు. ఆరోజుల్లో కవులూ, కథకులూ పట్నాలకు చేరలేదు. వాళ్ళు కొందరు ప్రెస్సుకు వచ్చేవాళ్ళు వాళ్ళ రచనల ప్రూఫులు వాళ్ళేదూసుకునేవాళ్లు.

వాళ్ళతో మాట్లాడటం తనను రచయిత కావటానికి ప్రోత్సహించింది. తకు భాష రానిమాట నిజమే—కాని వ్యావహారిక భాషకు ఒక స్వరూపం రావటానికి యింకా రెండు మూడు తరాలుపడుతుందనీ, అంతదాకా ఎరుపాడే భాషను వారు రచనకు ఉపయోగించటమే కర్తవ్యమనీ అన్నారు. తనకు ఇంగ్లీషు రాదు అటువంటివాళ్ళ రచనే జాతీయంగా ఉంటుందన్నారు ప్రజాస్వామ్యంలో అందరికీ రాసే హక్కుందన్నారు

ఇన్ని రకాల ప్రోత్సాహం లభించినమీదట రంగారావు సాహసించి ఒక చిన్న కథ రాశాడు. దాన్ని పత్రికలో వేసుకున్నారు. తానే కంపోజు చేశాడు-ఆ ఆనందం అన్నలో మరిచేదే కాదు!... ఆ చిన్న కథ నుంచి సినిమాలదాకా తోసుకు వచ్చాడు. ఒక్క చిన్న పాత్రను సరిగా పోషించలేని ఈ సినిమా రంగంలో తానొక కుమ్మరీ, దొమ్మరీ అపించుకున్నాడు. రంగారావు రక్తం ఉడికిపోయింది. కాని, ఆ అవమానాన్ని కిక్కురుమనకుండా దిగమింగాడు...

స్క్రిప్టు రాసున్నంతకాలమూ రంగారావుకు అంపశయ్యపై ఉన్నట్లే ఉన్నది. సినిమా ప్రపంచం తెలియక, మొగమోటపడి, కొన్నిరకాల మర్యాదలు పాటించి అతను మొదట్లో లేరోపాని పొగానపడ్డ మాట నిజమే! కథ తనది కాకపోయినా దాని బలికి తానెందుకు పోవాలనుకున్నాడు; కాని కథ విషయంలో ఎవరుపడితే వాళ్లు సూచనలు చేయవచ్చునని, దమ్మిడీ పుచ్చుకోనివాళ్ళు కూడా ఒకొక్కప్పుడు పనికివచ్చే సూచనలు చెప్తారనీ, పైవాళ్ళు చేసే సూచనలలో కొన్ని ఆమోదింపబడతాయనీ అతనికి తెలిసి వచ్చింది. ఇతర పిక్చర్లలోని సంఘటనలూ, పిడియాలూ కాపీ కొట్టడం గురించి మొదట్లో రంగారావుకు ఎంతో పట్టింపుగా ఉండేది కాని ఇకికూడా రివాజేనని తెలుసుకున్నాడు.

కాని మరికొన్ని విషయాలు అతను అంతసులువుగా అనుకోలేక బాధ పడ్డాడు. కథను వాళ్లు తరబడి దిద్ది, సవరణలు చేసి, అస్వారస్యంగా విసర్జించేశారు...ఇవాళ చాలా అద్భుతంగా ఉన్నదని రాసుకున్న సీను మరికొందరోజులకు కొట్టిపారేశారు...ఒక నటుడు డబ్బుకోసం వచ్చి, చెక్కును చూడకుండా సెనుడిబిలేబుకో పెట్టేసుకుని వెళ్ళిపోబోతూ, "అన్నట్టు స్క్రిప్టు ఎవ్వరాకా వచ్చిందో!" అన్నాడు అక్కడక్కడా దిద్దివి, "ఓ యబ్బా!" "ఇవేం సంభాషణలండీ!" "ఇది కూడానా!" అని అతి లేలిగా విమర్శించి, కారెక్కి వెళ్ళిపోయాడు.

అతను స్క్రిప్టు మూసివేసినదాకా రంగారావు శరీరంలో రక్తప్రసరణ దాదాపు నీలిబిలోయినంతపని అయింది. తరవాత పెట్టుమీద ఒకటి, "ఎవరయ్యా, ఈ సంభాషణలు రాసింది?" అని అడిగింది. "బాగా లేకపోతే నీ యిష్టం వచ్చినట్టు మార్చు" అని డైరెక్టరన్నట్టు. అప్పటికీ రంగారావుకు ఆ స్క్రిప్టుకో అన్నివిధాలా బుద్ధి తీరిపోయింది — దాని బాపతు డబ్బు చేతికి రావటంతప్ప.

చివరకు పట్టలేక రాఘవయ్యగారిని రంగారావు డబ్బు అడిగాడు రాఘవయ్యగారు కోప్పడలేదు, విసుక్కోలేదు, తన కష్టాలు చెప్పుకున్నాడు వాటిని గురించి రంగారావు సానుభూతితో వినవలిసిన అవసరమేమీ లేదు. కాని రచయితగా ఎవరికీ ఉద్రేకంగా చెబుతున్నా వినటం అలవాటు చేసుకుని ఉండటంచేత వినాడు పర్యవసానం మేమిటంటే రాఘవయ్య కష్టాలలో ఉన్నాడు. సూపరేటరీ వాళ్ళూ, పెట్రోలు కంపెనీవాళ్ళూ ప్రాపర్టీలు అడిగేవాళ్ళూ గట్టి నటులూ, ఆర్కెస్ట్రా వాళ్ళూ, అమాబాపతు డైరెక్టరూ, రాఘవయ్యగారికి శత్రువులైపోయి, జులాల్లాగా ఆయన రక్తం పీల్చేస్తున్నాయి ఆయన చెప్పకున్న వాటిలో అయిదేసి వేలపద్దులూ, పదేసి వేల పద్దులూ ఉన్నాయి ఒక్కొక్కడాక వళ్ళకు అమాంతంగా పన్నెండువేల చెక్కు ఇవ్వవలసి వచ్చింది! ఒక్క ప్లేబాక్ పాటకు అవిగాయ వెయ్యి గుండేసింది—అందులో ఆయ వందలు బ్లాక్ అని చెప్పుకుంటే తీరేకష్టాలు కావు.

ఇంతమంది శత్రువులచేత పీడింపబడే రాఘవయ్యగారికి తాను ఒక్కడే ఆప్తుడన్నమాట! ఆ శత్రువులు వేలకు వేలు గుంజడం స్వాభావికం, రంగారావు తనకు రావలసిన కొద్ది మొత్తం కనీసం అందుకో సగం—కోటం అస్వాభావికం!

తనను మిత్రవర్గంలో చేర్చిన రాఘవయ్యగారు పేనుబట్టో ఏమో, ఆయనను చూసినప్పుడల్లా రంగారావుకు తన తండ్రిలాగే వాడనిపించేది!—మిత్రుడుగా తన కష్టాలెందుకు వినగూడదు? ఇదేం మానవత్వం? మానవత్వమంటే మన కష్టాలు ఇంకొకరితో పంచుకుని, మన సుఖాలు మనకే ఉంచుకోవడమా? ఇతరుల కష్టాలను గురించి ఆలోచించనుకూడా ఆలోచించక పోవటమా?... రంగారావు, తన మూడో నవలకు టీశం వేసుకుని దానికి "మానవత్వం" అని పేరుకూడా నిర్ణయించాడు...

"కొంతైనా ఇప్పించండి. చాలా కష్టంగా ఉంది. దొరికిన చోటల్లా చేబదుళ్లు చేశాను." అన్నాడు రంగారావు. ఇవి రాఘవయ్యకే అప్రతిష్టగా పరిణమించి, అందరూ నవ్వుతున్నారనికూడా అందామనుకున్నాడుగాని మానేశాడు. రాఘవయ్య ప్రొడ్యూసరుగా ప్రస్తుతం పటుకు వేళ్లాడే మనిషయి ఉన్నాడు బుక్ చేసి ఉండడేమోనని రంగారావుకు అనుమానం కలిగింది.

"నే నివ్వవలేదే!" అన్నాడు రాఘవయ్య తనసత్యసంధతకు కళంకం వచ్చిన హరిశ్చంద్రుడి వాలకంతో. "కొంచెం" - నాలుగురోజులు - ఆగితే-కొంతైనా తప్పక పట్టుతాను. నీకూ తెలుసుగా? డిస్ట్రిబ్యూషన్ టుమ్స్ సగిర కొంచెం పేచీగా ఉంది. లేకపోతే...

నాలుగురోజులు పధ్నాలుగు రోజులయింది. డిస్ట్రిబ్యూటరి చేతి చెక్కుకోసం రాఘవయ్యకన్న రంగారావు పదిరెట్లు ఆత్రంగా కూచున్నాడు. చెక్కువస్తే తనకు తెలపమని ఆఫీసుబాయిదగ్గిరనుంచీ అనేకమంది కాళ్ళుబట్టుకున్నాడు.

చివరకా శుభదినం రానేవచ్చింది ప్రొడక్షన్ ఆఫీసు, కొలంపులరోజున గంగానమ్మ గుడిలాగే, సందడిగా ఉంది. పెద్దస్థానికు చెక్కులు కాయలో వళ్ళ ఇళ్ళకు వెళ్ళాయి (వారిలో ఒకరు డిస్ట్రిబ్యూషను సెటిలయేదాకా కాల్ షీట్ కు పిలవవద్దని కూడా చెప్పేశారుట!) అంతకన్న తక్కువ గ్రేడువాళ్ళు రాఘవయ్యగారి గదిలో చేరి మామూలుకన్న మరికొంచెం ఉత్సాహంగానూ, ఆనందంగానూ మాట్లాడుకున్నారు చిల్లర బాపతు హోటళ్లో చెదురుమదురుగా నిలబడి రకరకాల భోజనాలు కనబడ్డాయి. కొందరు రాఘవయ్యగారి గదికేసి తటపటాయిస్తూ కేసే, మరికొందరు "దాని కంతా ఉందిలే!" అన్నట్టు తలదిబ్బుడు పాత్రంలాగా ఆడించటమూ, "నాకే నమ్మకంలేదు," అన్నట్టు మూతి విరవటమూ, "అంతా వాడిదయ" అన్నట్టు భుజాలు కుదుపుకోవటమూ, ముఖం కప్పుకోవటమూ చేశారు. కొందరు తాము డబ్బుకోసం రానివాళ్ళంపెట్టి చిన్న గొంతుతో "అంకేశ్" విషయాలు మాట్లాడుకుంటున్నారు.

అందరికన్నా ఆలస్యంగా వచ్చిన రంగారావు ఆ అమాంబాపతులో చేరిపోయాడు

"మాతో నీకెందుకు, నువు లోపలికి వెళ్ళవయ్యా." అన్నట్టు ఒక చిల్లర నటుడు రంగారావుమీద అభినయం చేశాడు. కాని రంగారావు గదిలోకి ప్రవేశించలేదు. బొత్తిగా ప్రాథమికావసరాలకు కూడా డబ్బులేక, బాకీదార్లకు ఆగదిలో తావులేదు. తనతో మరీఎక్కువ అవసరం ఉన్నవారిదగ్గరకు లక్ష్మి ఆభరణం వస్తుంది.

అదే అయింది కూడా. లోపలి వాళ్ళను పాగానంపుతూ బయటికి వచ్చిన రాఘవయ్యగారు విసిరిందిన మొహంతో అమాంబాపతు వాళ్ళ మధ్యకువచ్చి "ఇక మనకేమీ చింతలేదు. మీరంతా రేపురండి! ఇచ్చేస్తాము" అన్నాడు.

"రేపు మళ్ళీ రాహుకాలమూ, యమగండమూ, వారశూల ఉండకుండా మాడండి, బాబూ!" అన్నాడు చిన్నకామెడియన్ సత్తెం అందరూ నవ్వారు. ఈ అశలపాహవ్యం తరువాత, ఆరోజే నిరవేసి డబ్బు వసూలుచేసుకుందామని తీర్మానించుకున్న వాళ్ల ఆటకటియిపోయింది

"అంతేకుర,బంతిభోజనాలయినాకే యేనాడాళ్ళకు యోగిలాసులు! పండగల్లినపుడన్నాడే పాకీవాళ్ళ మామూళ్లు! అన్నాడు రంగారావు

అతడు కడుపుమండి అన్నప్పటికీ, ఈ మాటలు కడుపుమండి వాళ్ళకు ఘాటుగా తగులుతాయని అతను ఊహించలేదు అందరూ ఒక్కసారి స్తంభించిపోయినట్టు అతనికి అనిపించింది.

రాఘవయ్య అతనికేసి తిరిగి "నువ్విక్కడే ఉన్నావా? లోపలికి రాకపోయావా?" అంటూ భుజం మీద చెయ్యివేసి గదిలోకి తీసుకుపోయి, ఎక్కౌంటెంట్ రామస్వామితో "రంగారావుకు ఫైవ్ హండ్రెడ్ చెక్కు ఇవ్వండి. రేపటికేజ్ వెయ్యండి" అని చెప్పి "నేనలా స్టూడియోకేసి వెళ్ళొస్తాను!" అంటూ వెళ్ళిపోయినాడు

తరువాత అరగంటసేపు కూచోబెట్టి రామస్వామి, "మీరిక్కడనే వుండిపోకా? చెక్ పైన అయ్యా సిగ్నేచర్ చెయ్యవలసే. సాయంకాలంవచ్చి తీసుకోండి! మీచెక్ ఎక్కడికీపోదు!" అన్నాడు.

"డబ్బే ఇవ్వకూడదూ. అయిదు వందలేగా!" అన్నాడు రంగారావు

రామస్వామి తన కష్టాలు ప్రారంభించాడు, చెక్కు తయారుచేసూ

"చూస్తిరా! రేపటి డేట్ గా నే పిస్తే! క్యాష్ ఇచ్చేదానికేమో! ఇవ్వొద్దనూ! మరి పిల్లకాయల టిఫిన్ కరుజాకూ, ఇంకా చిల్లర కరుజులకూ క్యాష్ దాచలేవయిపోతుందనుకో! రేపు మీరు క్యాష్ చేసుకున్నకో! క్రాస్ చేస్తున్నా! ఓపెన్ గా విడుచున్నా! మీకు ఎకౌంట్ ఉందిగదా!" అన్నాడు రామస్వామి.

"నాకు ఎకౌంటూ బొకౌంటూ లేవు లెండి," అన్నాడు రంగారావు

"పరీ ఇట్స్, పేయర్ చెక్ ఇస్తున్నా బాంక్ కువెళ్ళి నేనుగా క్యాష్ పుచ్చుకోవచ్చునూ!"...

మర్నాడుఉదయంగాని రాఘవయ్య సంతకంతో చెక్కు రంగారావు చేతికి అందలేదు దాన్ని తీసుకున్నప్పుడు రంగారావు మనసితీ దూరప్రయాణం చేసి కష్టస్థానాన్ని చేరుకునే బండి స్థితిలో ఉన్నది.

అయిదు వందలు! అంత డబ్బు తన చేతికి ఇంతవరకు ఎవరూ ఇవ్వలేదు ఇది కూడా తనకు రావలసిన దానిలో కొంతే ఇంతడబ్బు తనబోటి వాడికి సినిమారంగంలోతప్పఇక్కడెవరికు తుంది? పెద్దవర్కరుగాఉంటూ ఎన్నో ఏళ్ళు పని చేశాక గాని రంగారావు ఏడాదికి అయిదువందలు సంపాదించలేదు.

అతనికళ్ళు మళ్ళీమళ్ళీ అయిదు వందలు సంఖ్యమీదికి వెళ్ళాయి... నాగరికత చేసిన గాయమేమో ఏమోగాని బ్యాంకులో ఉండే డబ్బులో అయిదు వందలు తనదికాకపోటానికి ఈ కాగితం ముక్క కీలకం!

"ఈబ్యాంకు, తెలుసుగా, పాయల్ పార్కుదగ్గిరే ఉంటుంది పదిగంటలు దాటితే మూస్తాము. వెంటనే వెళితే గాని—ఆలస్యం కావద్దు" అని అనిసెంటు డెరక్టరు చెప్పిన మాటలు చెవులలో మోగుతూ రంగారావు బయలుదేరాడు.

అతను బ్యాంకు ఎక్కడున్నదీ కనుక్కు నేటప్పటికే తొమ్మిది ముప్పావైపోయింది లోపలికి పోయి కాకతతికి ఎంతతాతయోమయంగానూ ఆగమ్యగోచరంగానూ తోచింది. ఈ చెక్కు ఎవరికివ్వాలి? ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలో ఎవరి నడగాలి?

ప్రతిమనిషికీ కొన్ని విషయాలు వర్జ్యంగా ఉంటాయి. ఆ విషయాలను గురించి ఆలోచించదలచినప్పుడే బుర్ర పనిచెయ్యక ముసుగుకు పోతుంది. రంగారావును ఎంత పెద్ద ప్రెస్‌లోనో తీసుకుపోయి నా కొద్ది సేపట్లో దాన్ని అవగాహన చేసుకోగలుగుతాడు. ఇప్పుడిప్పుడు పత్రికాకార్యాలయాలలోకూడా అతనికి మిస్టరీ ఏమీలేదు కాని బ్యాంకు పూర్తిగామిస్టరీ.

బోనులో పులిలాగా కటకటాలు వెనక కూచుని ఉన్న ఒక యువకుడు రంగారావు పడే సంక్షోభమాసి, "ఏమండీ, మీ పని ఎవరన్నా చూస్తున్నారా?" అని అడిగాడు.

రంగారావు మూసుమాట్లాడకుండా చెక్కుతీసి, కంతలోనుంచి అతనికిచ్చాడు. అతను దాన్ని ఎగాదిగా చూసి, "ఓపెన్ చెక్కే! క్యాష్ తీసుకుంటాయిగదూ! ఐడెంటిఫికేషన్ అవసరమే!" అన్నాడు.

"అంటే?" అన్నాడు రంగారావు

"మీరేగా డి. వి. రంగారావు?"

"అవును."

"ఎమ్మెల్సీగుర్తించేవాళ్ళెవరన్నా—'

బోనులో పులిమాట పూర్తికాకముందే, "ఏం గురూ?" అన్న కేక వినిపించింది. కామెడియన్ సత్తెం జీవుడల్లే వచ్చాడు.

"సత్తెంగారికి తెలుసాఏం? ఇక నేం! దీనికెవరికంతకం చెయ్యాలి" అంటూ బ్యాంకు గుమాస్తా చెక్కు రంగారావుకు తిరిగి యిచ్చాడు. తన చెయ్యి వదిలిపోయిందనుకున్న చెక్కు తిరిగి చేతికిరావటం రంగారావుకు అనుభవంగా తోచింది. బారిష్టరు పాల్వాతిశం టోపీలాగా అది తనను వదలదేం?

రంగారావు సత్తెం సహాయంతో చెక్కుకెనక ఇంగ్లీషులోనే సంతకం చేసి క్లర్కుకు తిరిగి యిచ్చేశాడు

"అలా కూచోండి" అన్నాడు క్లర్కు.

రంగారావుకు సత్తెంతోడు కూచున్నాడు ఇద్దరూ మాటాడుకోవటంలో కాలయాపన తెలియకుండా తిరిగింది. రంగారావు తలఎత్తిచూసేసరికి బ్యాంకుకు వచ్చిన వాళ్ళందరూ వెళ్ళిపోయి ఉన్నారు. గడియారం పదికొట్టింది జవానువచ్చి బ్యాంకుద్వారం ఒకటికొక్క మూశాడు.

"సత్తెంగారూ!" అని క్లర్కు పిలిచాడు.

సత్తెం లేచివెళ్ళి అతనితో ఏదో మాట్లాడి వచ్చి రంగారావుతో, "క్యాష్ లేదుట!" అన్నాడు.

ఆచెక్ నాలుగు గీసుకొనటానికి కూడా పనికి రాదన్నది బుర్రలోకి ఇంకటానికి రంగారావుకు చాలా కాలం పట్టింది. అదేరేటున అతని కాళ్లు జల్లబడటమూ, కడుపుమండి పోవటమూ కూడా జరిగింది.

(సశేషం)

విశాలాంధ్ర

ఆంధ్ర నాటకరంగానికి వన్నె తెచ్చిన 'నాట్యకళా ప్రపూర్ణు'ని సంస్మరణ: రాష్ట్రప్రభుత్వం ఏటేటా 'రాఘవవర్ధంతి'ని జరపడం సముచితమని సూచన

"నాట్యకళా ప్రపూర్ణ" రాఘవను స్మరించనిదే ఆంధ్ర నాటకరంగాని కిసంబంధించిన ఏ కార్యక్రమాన్ని ప్రారంభించడం న్యాయంకాదు. ఆంధ్ర నటలోకానికాయన శిరోభూషణం. వారి స్థానాన్ని ఎవ్వరూ అందుకోలేరేమో! ఆంధ్ర నాటక రంగచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడవలసిన నటులపేర్లలో ప్రథమ స్థానమాయనదే అట్టి నటకాగ్రేసరుని సంస్మరణార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏటేటా 'రాఘవ వర్ధంతి' జరపడం సముచితం.

నాటక రచయితగా, నటుడుగా గాయకుడిగా పేరొందిన ఆంధ్ర నాటకపితామహా" ధర్మవరం రామకృష్ణమాచార్యులు గారికి రాఘవ మేనల్లుడు. ఆయన పూర్తిపేరు తాడిపర్తి రాఘవాచార్యులు. రాఘవ అత్యుత్తమ స్థాయికి చెందిన నటుడే యుండేవాడు. అతని వినమ్రతతో తాను నాటకాలకు విద్యార్థినని యు, "ఆచార్యులు" నామముతో పిలిపించుకొనుటకు తనకు అర్హత లేదనియూ తెలిపి, తన పేరులోని "ఆచార్యులు" అను భాగమును తనకు తానుగా తొలగించి ప్రదర్శించి, ప్రకంపనం సంపాదించుకొన్నది. ఆనాడు కృష్ణమాచార్యులుగారే నాయక పాత్రల నిర్వహిస్తూవుండేవి. మద్రాసులో జరిగిన బాలలో స్త్రీప్రధానంగా ప్రదర్శనమనినిచ్చిన మొట్టమొదటి బొత్సాహిళ రంగరంగా ప్రదర్శించి, ప్రకంపనం సంపాదించుకొన్నది. ఆనాడు కృష్ణమాచార్యులుగారే నాయక పాత్రల నిర్వహిస్తూవుండేవి. మద్రాసులో జరిగిన బాలలో స్త్రీప్రధానంగా ప్రదర్శనమనినిచ్చిన మొట్టమొదటి బొత్సాహిళ

నిశీకరణ విషయంలో కళాతిన అభిప్రాయభేదాల కారణాన "సరస విశోదినీ సభ"ను వీడి, బళ్ళారిలోని శ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారు నడుపుకూవుండిన "సుజనోరంజన సభ"లో చేరి నటిస్తూ ఉండేవారు.

కృష్ణమాచార్యులుగారు 1981 ప్రాంతంలో స్థాపించిన "సరస విశోదినీ సభ" 1891 సం॥ వేసవిలో మద్రాసు వెళ్ళి విక్టోరియా పబ్లిక్ హాలు"లో అనేక ప్రదర్శనలను, జనరంజకంగా ప్రదర్శించి, ప్రకంపనం సంపాదించుకొన్నది. ఆనాడు కృష్ణమాచార్యులుగారే నాయక పాత్రల నిర్వహిస్తూవుండేవి. మద్రాసులో జరిగిన బాలలో స్త్రీప్రధానంగా ప్రదర్శనమనినిచ్చిన మొట్టమొదటి బొత్సాహిళ

నాటక సమాజం 'సరస విశోదినీ సభ'యే. వీరి ప్రదర్శనలను చూచిన మీదట కలిగిన ఆనందోత్సాహముల వలన ప్రేరేపింపబడి మద్రాసు నందలి విద్యావంతులైన శ్రీ పి. సంబంధం మొదలియారు మొదలగు నాటకకళాప్రియులు "సంగీత విలాస సభ"ను స్థాపించారు. ఈ ధర్మకర్తలవారే మొదటిసారిగా తెలుగు నాటకాలలో పద్యాలు, పాటలు వాడి సంగీతంతో పాడే పద్ధతికి దారి తీసినవారు.

రాఘవ విద్యార్థిదశ చాల దీనతనంతో గడపవలసినట్టి మద్రాసులో దడుపుకూవుండగా లేమికి విసుగు చెంది, ఒకనాడు విరక్తితో సముద్రంలోపడి తనువు చాలించుకుందామని నిశ్చయించుకొని కడలివైపు వెళ్లుచుండగా - దారిలో ఆయన మిత్రుడు శ్రీ సూడూరు లక్ష్మీనారాయణ తటస్థపడడంతో ఆ ఆత్మహత్యా ప్రయత్నం సమ్మెంద దట. లక్ష్మీనారాయణగారు అప్పటి రాఘవ ముఖకవళికలను చూడడంతో తన ఆయన తలపెట్టిన అఘాయిత్యాన్ని గ్రహించి, ఆనాటికి మూడు రోజుల నుండి తిండిలేక పస్తున్న రాఘవను హోటల్‌కు కెంటబెట్టుకు వెళ్ళి సుష్టుగా ఫలహారాలు తినిపించి, వెంటవుండి బసకు తీసుకువెళ్లి - రాఘవను మందలించారట- 1935 సం॥లో లక్ష్మీనారాయణగారు కూడ వుండగ, రాఘవ వారితో స్వయం గా యీ విషయం చెప్పారు.

రాఘవ వృత్తిపరత న్యాయవాది పట్టుగలిగిన లాయరుగా కీర్తి నార్జించాయి. మంచి 'ప్రాక్టీసు' కలిగివుండి, పుష్కలంగా ధనం సంపాదించేవారు. "పబ్లిక్ ప్రాసిక్యూటర్"గా పనిచేసినవారు. రాఘవ కోర్టులో వాదిస్తూవున్నా, 'ఆర్గ్యుమెంట్సు' చెపుతూవున్నా, ఆనాడు జడ్జీలుగా వుంటూవుండిన ఆంగ్లేయులూ, తోడి లాయర్లు అందరూ ఆయన పాండిత్యానికి, ఆంగ్ల భాషాస్వారణకు ముగ్ధులై వింటూ వుండేవారట. ప్రభుత్వం ఆయనకు 'రావుబహదూర్' బిరుదును యిచ్చి

(మిగతా 8వ పేజీలో)

పూలబాలలు

మందార పూబాల మేనత్త తనయ
మల్లెపూవుల బాల మాస్టారి ముద్దు!
పొన్నపూవులబాల పెద్దక్క పట్టి
ప్రొద్దు తిరుగుడు పూవు పూజారి పుత్రి
బొగడ పూవులబాల బుజ్జాయి చెల్లి
బంతిపూవులబాల బంగారు కొండ!
గులాబీల బాల గయ్యాళిగంప
గన్నేరు పూబాల గౌరిదేవమ్మ!
సంపెంగ పూబాల సంతోష చిహ్నం
నందివర్ధనబాల నందనవసంతం!
చామంతి పూబాల చాప కన్నులది
జాజిపూవుల బాల కవిత లల్లునది!
పూలబాలలు మనకు ప్రియమైనవారు
పేదబాలలు మనకు పంచప్రాణాలు!!

రచన: 'పూర్ణ'



గుంటూరు జనరల్ ఆస్పత్రి భవనాలు. —(నెప్ట్యూన్ స్టుడియో సౌజన్యంతో).